నమ్మలేని నిజాలు

పుండుపై కారం
మానని రాచపుండు
ఓ రాచ క్రీడ.

అంతా ఓటుకే
ఆహార్యంపై రగడ
జనం ఉవాచ.

స్వరాలతార
ధ్రువుడితో చెలిమి
లతా కోయిల.

తెల్ల మబ్బులు
ఎన్నికల ఋతువు
గెలుపు పంట.

అడవి ఆర్తి
ఆకలి ఆక్రందన
ఉందు ఉండనీ.

- రేడియమ్
సెల్: 9291527757




# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com


కే సీ ఆర్ ప్రకటించే
నిత్య కొలువుల పంట !
ఉండబోతుందా ఒకరు
ఉద్యోగి ఇంటింట?

ఎదారి నిరుద్యోగులకు
ఇంకెన్నో ఒయాసిస్సులు !
ఉంటాయా పొందినోళ్ల
పెద్దవాళ్ల ఆశీస్సులు ?

శ్రీనిజం

- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245





హైదరాబాద్ | గురువారం 10-3-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 182 | పేజీలు: 8 | వెల: రూ.1/-


## యువతకు మంచి రోజులు - సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు - ఎమ్మెల్యే దాసరి



హైదరాబాద్, మార్చి 9:రాష్ట్రంలోని యువతకు మంచిరోజులు వచ్చాయని పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. 91వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ చేస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినందుకు పెద్దపల్లి నియోజకవర్గ యువత పక్షాన సీఎం కేసీఆర్ కు పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాబోయేది ఉద్యోగ నామ సంవత్సర మని, నోటిఫికేషన్లు జారీ కాగానే యువత దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 95 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకే లభించడం హర్షణీయమన్నారు. పెద్దపెల్లి నియోజక వర్గంలోని యువత పెద్ద ఎత్తున ఉద్యోగాలు పొందేలా కృషి చేస్తామన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల సంబురాలు

- 80,039 ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు
- 11,103 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తాం
- ప్రతీ సంవత్సరం ఉద్యోగాల భర్తీ క్యాలెండర్ : సీఎం కేసీఆర్



హైదరాబాద్, మార్చి 9:నిరుద్యోగులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తీపి కబురు అందించారు. సీఎం కేసీఆర్ ప్రకటనతో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల సంబురాలు ఆకాశన్నాంటుతున్నాయి. కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష నియామక ఖాళీలు 91,142 ఉండగా, ఇందులో 11,103 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయగా, మిగిలిన 80,039 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు నేటి నుంచే వెలువడుతాయని సీఎం కేసీఆర్ శాసనసభా వేదికగా ప్రకటించారు. ఇక నుంచి ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ సిద్ధం చేస్తామని తెలిపారు. తద్వారా నోటిఫికేషన్లు జారీ చేసి ఉద్యోగాల భర్తీ చేపడుతామని కేసీఆర్ స్పష్టం చేశారు.

నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం.. ఒక్కొక్కటిగా సాకారం చేసుకుంటూ వెళ్తోంది. భారీ ప్రాజెక్టులతో ఇప్పటికే రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరందించి తెలంగాణను సస్యశ్యామలం చేసింది టీఆర్ఎస్ ప్రభుత్వం. కేసీఆర్ మానస పుత్రిక అయిన మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరును అందించారు. ప్రభుత్వానికి వివిధ మార్గాల్లో సమకూరుతున్న ఆదాయ వనరులను సబ్బండ వర్గాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. అంతే కాకుండా ఏడేండ్లలోనే అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచి, తలసరి ఆదాయంలో నంబర్‌వన్‌గా నిలిచింది. ఇప్పటికే వివిధ శాఖల్లో లక్షకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం.. నేడు భారీ సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి ప్రకటన చేసింది. 80,039 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ రోజు నుంచే నోటిఫికేషన్లు వెలువడుతాయని సీఎం ప్రకటించారు.

తెలంగాణ పరిధిలోని అన్ని యూనివర్సిటీల్లో 2,020 బోధన పోస్టులను, 2,774 బోధనేతర పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీంతో మొత్తం ప్రత్యక్ష నియామక ఖాళీలు 91,142 ఉన్నాయని తేలింది. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ పోగా రాష్ట్రంలోని నేరుగా నియామకం చేయాల్సిన ఖాళీల సంఖ్య 80,039 ఉన్నట్లు తేలిందని సీఎం తెలిపారు.

ఈ పోస్టుల భర్తీని వెంటనే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందనే శుభవార్తను రాష్ట్ర యువతకు తెలియజేయడానికి సంతోషిస్తున్నాను అని సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ భర్తీ ప్రక్రియ వల్ల ఏటా సుమారు రూ. 7,000 కోట్ల అదనపు భారం రాష్ట్ర ఖజానాపై పడుతుంది. అయినా కూడా ప్రభుత్వం ఈ సాహసోపేత నిర్ణయాన్ని తీసుకుంది. ఇక నుంచి ఖాళీలను ముందే గుర్తించి, ప్రతీ సంవత్సరం ఉద్యోగాల భర్తీ క్యాలెండర్‌ను ప్రకటించి, పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అన్ని విభాగాలు తమ వద్ద ప్రతీ సంవత్సరం ఏర్పడే ఖాళీల వివరాలు సిద్ధం చేస్తాయి. నోటిఫికేషన్ల జారీ కోసం ఆయా నియామక సంస్థలకు సమాచారం ఇస్తాయి. ఉద్యోగార్థులు అన్ని నియామక పరీక్షల్లో పోటీ పడేందుకు వీలుగా మధ్యలో తగిన వ్యవధి ఇస్తూ నోటిఫికేషన్లను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం కేసీఆర్ తెలిపారు.

ఇక పై రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండరని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తేల్చిచెప్పారు. ఉద్యోగ నియామక నోటిఫికేషన్ల ప్రకటన సందర్భంగా ఈ విషయాన్ని కేసీఆర్ వెల్లడించారు. రాష్ట్రంలోని 11,103 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు.

ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణకు కాంట్రాక్టు ఉద్యోగులు వారసత్వంగా లభించారు. ప్రభుత్వరంగంలో ఇంత పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు ఉద్యోగులు ఉండటం సబబు కాదని తెలంగాణ ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రం ఏర్పాటైన కొత్తలోనే 2014 జూన్ 2 నాటికి కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్న వారిని మానవీయ దృక్పథంతో ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని నిర్ణయించింది. అయితే కొన్నిరాజకీయ పార్టీలు సంకుచిత మనస్తత్వంతో కోర్టులో కేసులు వేసిన నేపథ్యంలో హైకోర్టు జారీ చేసిన తాత్కాలిక ఉత్తర్వుల కారణంగా ఈ ప్రక్రియ మధ్యలో నిలిచిపోయింది. ప్రభుత్వం పట్టు విడవకుండా న్యాయ పోరాటం చేసింది. ప్రభుత్వ పోరాటం ఫలితంగా గతేడాది డిసెంబరు 7న సంబంధిత రిట్ పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఆదేశాలను వెలువరించింది. అవరోధాలన్నీ తొలగిపోయిన నేపథ్యంలో కాంట్రాక్టు ఉద్యోగుల సేవలను ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తున్నది. ఇక పై రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగ నియామకాలుండవు అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

ఇక నుంచి ప్రతి సంవత్సరం ఉద్యోగాల భర్తీ క్యాలెండర్ ప్రకటిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభా వేదికగా ప్రకటించారు. నీళ్లు, నిధులు సాధించుకున్నట్టే, ఉద్యోగ ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు. 80,039 ఉద్యోగాలకు నేటి నుంచే నోటిఫికేషన్లు వెలువడుతాయని చెప్పారు.

ఇక నుంచి ఖాళీలను ముందే గుర్తించి, ప్రతీ సంవత్సరం ఉద్యోగాల భర్తీ క్యాలెండర్‌ను ప్రకటించి, పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేసీఆర్ తెలిపారు. ఈ మేరకు అన్ని విభాగాలు తమ వద్ద ప్రతీ సంవత్సరం ఏర్పడే ఖాళీల వివరాలు సిద్ధం చేస్తాయి. నోటిఫికేషన్ల జారీ కోసం ఆయా నియామక సంస్థలకు సమాచారం ఇస్తాయన్నారు. తద్వారా నోటిఫికేషన్లు విడుదలవుతాయన్నారు. ఉద్యోగార్థులు అన్ని నియామక పరీక్షల్లో పోటీ పడేందుకు వీలుగా మధ్యలో తగిన వ్యవధి ఇస్తూ నోటిఫికేషన్లను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కేసీఆర్ స్పష్టం చేశారు.



## రష్యా దాడిలో తెగిపోయిన 750కేవీ విద్యుత్ లైన్ : ప్రమాదంలో యూరప్ దేశాలు



న్యూఢిల్లీ, మార్చి 9:ఉక్రెయిన్ వర్సెస్ రష్యా యుద్ధం కొనసాగుతోంది. చెర్నోబిల్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ప్రమాదంలో ఉంది. రష్యా దాడిలో 750కేవీ విద్యుత్ లైన్ తెగిపోయింది. దీంతో యూరప్ దేశాలు ప్రమాదంలో పడనున్నాయి. న్యూక్లియర్ ప్లాంట్ కు పవర్ సరఫరా నిలిచిపోయింది. న్యూక్లియర్ ఫ్యూయల్ వేడెక్కి ఆవిరి కానుంది. వాతావరణంలో కలిసి రేడియేషన్ వ్యాపించే అవకాశముంది. రేడియో ధార్మిక పదార్థాలను ఫ్యూయల్ విడుదల చేయనుంది. బెలారస్, ఉక్రెయిన్, రష్యా, యూరప్ కు రేడియేషన్ వ్యాపించనుంది.

## సీఎం పర్యటనను సక్సెస్ చేసిన అందరికి ధన్యవాదాలు : మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, మార్చి 9 : వనపర్తి జిల్లాలో మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం వనపర్తి నియోజకవర్గంలోని టీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాలను నిజం చేయాలని, వారి ఆకాంక్షలు, ఆశల మేరకు పని చేయాలని పిలుపునిచ్చారు. మనపై బాధ్యత పెరిగిందని, మరింత ఉత్సాహంగా పని చేయాలని పార్టీశ్రేణులను కోరారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలన్నారు. గ్రామాల్లో ప్రతి చెరువు, కుంటల్లో ఉన్న ఒండ్రు మట్టిని పొలాలలకు తరలించాలని ఆదేశించారు. దీంతో భూసారం పెరగడంతోపాటు ఎరువుల వినియోగం తగ్గుతుందన్నారు.

ఈ విషయంలో వనపర్తి రైతులు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని కోరారు. మెట్టుపల్లి రైతులకు సాగునీరు అందించేందుకు త్వరలో సర్వే చేయిస్తామని పేర్కొన్నారు. తాగునీరు అందని గ్రామాలను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వనపర్తిలో త్వరలో అతిపెద్ద రైతు సమ్మేళనం నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు.




### చరిత్రలో నేటినిజం



(మార్చి 10 నవలా రచయిత డా॥ కేశవరెడ్డి జయంతి..)

-రాధశ్రీ
సెల్: 9494481210



## ఓయూలో టీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు

హైదరాబాద్, మార్చి 9: రాష్ట్రంలో దాదాపు 91 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో టీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా కేసీఆర్, టీఆర్ఎస్ అనుకూల నినాదాలతో ఆర్ట్ కళాశాల మార్మోగింది. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, రంగులు చల్లుకుని, మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. నిరుద్యోగులు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున గుమిగూడి నృత్యాలు చేశారు.

ఈ సందర్భంగా తుంగ బాలు మాట్లాడుతూ నీళు, నిధులు, నియామకాలు నినాదంతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న అనంతరం అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఒక్కొక్క అంశంలో సంపూర్ణంగా ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు బండారి వీరబాబు, మంద సురేశ్, కోతి విజయ్, శిగ వెంకట్, కృష్ణ, ఆవాల హరిబాబు, జీడీ అనిల్, శశిపాల్, కొంపల్లి నరేశ్, శివ, సందీప్, రేణు, రాంబాబు, జానయ్య, సంపత్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియామకాలతో మరింత సర్వతోముఖాభివృద్ధి: కిరణ్‌గౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ నూతన ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలతో రాష్ట్రం మరింత సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని టీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండగాని కిరణ్‌గౌడ్ చెప్పారు. ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కేసీఆర్ ప్రకటనతో ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ ఎదుట కిరణ్‌గౌడ్, వల్లమల కృష్ణ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కేసీఆర్ ప్రకటనతో నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురించాయని అన్నారు.ప్రతీ ఏడాది ఉద్యోగాల భర్తీ క్యాలెండర్‌ను ప్రకటించి, పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని నిర్ణయించడం కేసీఆర్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పల్లా ప్రవీణ్‌రెడ్డి, మంద సురేశ్, పడాల సతీశ్, గదరాజు చందు, స్వామియాదవ్, జిల్లా నాగయ్య, శోభన్, శ్రీమాన్, జానీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కీవ్‌లో పాకిస్థాన్ అమ్మాయిని కాపాడిన ఇండియన్ ఎంబసీ

కీవ్, మార్చి 9 : రష్యా దాడులతో ఉక్రెయిన్‌లోని కీవ్ నగరం దద్దరిల్లుతున్న విషయం తెలిసిందే. అయితే కీవ్‌లో చిక్కుకున్న పాకిస్థాన్ అమ్మాయి అస్మా షఫీక్‌ను భారతీయ అధికారులు రక్షించారు. కీవ్ నగరం నుంచి అస్మాను ఇండియన్ ఎంబసీ బయటకు తీసుకువచ్చింది. ఇప్పుడు ఆమె పశ్చిమ ఉక్రెయిన్ వైపు పయనిస్తోంది. కీవ్ నుంచి సురక్షితంగా తరలించినందుకు అస్మా భారతీయ అధికారులకు థ్యాంక్స్ చెప్పింది. ప్రధాని మోదీ ఇచ్చిన సపోర్ట్‌కు కూడా ఆమె కృతజ్ఞతలు తెలిపింది. త్వరలోనే ఆ అమ్మాయి తన కుటుంబసభ్యులను కలుసుకోనున్నది. కీవ్‌లో ఉన్న ఇండియన్ ఎంబసీ వల్లే తాను ప్రాణాలతో ఆ నగరాన్ని దాటినట్లు ఆమె తెలిపింది. కొన్ని రోజుల క్రితం ఆపరేషన్ గంగాలో భాగంగా.. బంగ్లాదేశీతో పాటు నేపాలీ వ్యక్తుల్ని కూడా ఇండియన్ ఎంబసీ రక్షించింది.

## ఆశా వర్కర్‌లు అందిస్తున్న సేవలు ఎనలేనివి : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్, మార్చి 9:ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఆశా వర్కర్‌లు అందిస్తున్న సేవలు ఎనలేనివని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మారేడ్‌పల్లి మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్‌లో టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్‌తో కలిసి ఆశా వర్కర్ లకు స్మార్ట్ ఫోన్‌లను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిందని చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా పరీక్షలు, మందులు అందజేయబడుతున్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అంతే కాకుండా పేదలు అత్యధికంగా నివసించే బస్తీ లలో బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసి పేదల ముంగిటికి ప్రభుత్వ వైద్య సేవలు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇందులో కూడ సూమారు 56 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి కేవలం పరీక్షలు కోసం వేలాది రూపాయాలు ఖర్చు చేయాల్సి వస్తుందని అన్నారు.

పేద, మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కోట్లాది రూపాయాల వ్యయంతో అత్యాధునిక పరికరాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల అమలు లో స్మార్ట్ ఫోన్‌లు ఆశా వర్కర్‌లకు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యధికారి డాక్టర్ వెంకట్, డాక్టర్ రాజ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలు.. శ్రీరాంనగర్ క్లస్టర్‌కు 10 అవార్డులు..



హైదరాబాద్, మార్చి 9: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందిని ఉత్తమ సేవా పురస్కారాలతో సత్కరించడం పట్ల ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. కరోనాకు ఎదురొడ్డి ప్రజల ప్రాణాలను కాపాడడంలో చూపిన మానవత్వానికి ఉత్తమ పురస్కారాలతో సత్కరించడం వారిలో సంతోషాన్ని నింపింది. శ్రీరాంనగర్ క్లస్టర్‌లో 10 మంది వైద్య సిబ్బందికి ఉత్తమ సేవల అవార్డులు వచ్చాయి.

శ్రీరాంనగర్ క్లస్టర్ అధికారి డాక్టర్ అనురాధ (ఎస్పిహెచ్‌ఓ), మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జువేరియా బేగం (వినాయక్‌నగర్), పీహెచ్‌ఎన్ మధులత (షౌకత్‌నగర్), ఏఎన్ఎంలు నాగవేణి (శ్రీరాంనగర్), దీనమ్మ (వినాయక్‌నగర్), ఫార్మాసిస్ట్ అనూష (జూబ్లీహిల్స్?), ఆశా వర్కర్లు విజయలక్ష్మి (జూబ్లీహిల్స్?), సత్యవతి (శ్రీరాంనగర్), సరళమ్మ (వినాయక్‌నగర్), విజయలక్ష్మి (బంజారాహిల్స్?) లకు అవార్డులు దక్కాయి.

మంగళవారం జిల్లా వైద్యశాఖాధికారి కార్యాలయ ప్రాంగణంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ శర్మన్, సిటీ సివిల్ కోర్టు జడ్జి స్వాతి రెడ్డిలు జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ జె.వెంకటి, ఎస్పిహెచ్‌ఓ డాక్టర్ అనురాధతో కలిసి అవార్డులు అందజేశారు. బోరబండ యూపీహెచ్‌సీకి చెందిన ఆశా వర్కర్ నందిని మంత్రి తలసాని శ్రీనివాస్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.




దేశంలో మహిళల కోసం అత్యధికం గా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలో అత్యధిక వేతనాలు కూడా మన అంగన్వాడీలకే అందుతున్నా యని రాష్ట్ర గిరిజన స్త్రీ,-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం రవీంద్రభారతిలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులు సత్యవతి రాథోడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహిళా కమీషన్ ఛైర్మన్ సునీతా లక్ష్మారెడ్డి తదితరులు హాజరయ్యారు.

వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన 40 మంది మహిళలను సన్మానించి రూ.లక్ష నగదు ప్రోత్సాహకం అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ మహిళలకు సంబం ధించి మహిళా దినోత్సవం జరుపుకోవడానికి ఒకరోజు సరిపోదని మూడు రోజుల పాటు నిర్వహించుకుంటున్నామని, అనేక మందిని ఈ మూడు రోజులుగా అనేక వేదికల్లో సన్మానం చేసుకున్నామని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన వారికి అవార్డులు, ప్రదానం చేశామని, బడ్జెట్‌లోనూ మహిళాభివృద్ధికి నిధులు కేటాయించారన్నారు. నాడు ఎన్టీఆర్ పద్మావతి విశ్వ విద్యాలయం తీసుకొస్తే,


నేటినిజం

# సాహితీ కెరటాలు

E-mail : netinijam93@gmail.com website: www.netinijam.com




## ఘంటారావం

అవసరముంటే
తమలపాకులా సేవిస్తారు
అవసరం తీరితే
విస్తరాకులా విసిరేస్తారు.

ప్రత్యుపకారం
పొందాలనుకోకు
పరోపకారం
వ్యాపారమనుకోకు.

ఆత్మీయులతో చెప్పకపోతే
ఆవేదన తీరేదెలా?
కన్నీటిని కార్చేది
కన్నొక్కటే కాదు కదా?



-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

# మహిళాభివృద్ధి కోసం తెలంగాణలోనే సంక్షేమ పథకాలు అమలు

## అంగన్‌వాడీ కార్యకర్తలకు దేశంలోనే అత్యధిక వేతనాలు అమలు- మంత్రి సత్యవతి రాథోడ్



హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంగళవారం మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్.చిత్రంలో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి డి. దివ్య తదితరులు.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ సంవత్సరపు నినాదం**
**'సుస్థిరమైన రేపటి కోసం నేటి నుండే లింగ సమానత్వం సాధిద్దాం**




సభలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్. వేదికపై మంత్రి సత్యవతి రాథోడ్, ఆకుల లలిత, మామిడి హరికృష్ణ



ఆర్.లక్ష్మిరెడ్డిని సత్కరిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్ | డీఐజీ బడుగుల సుమతి | బైస వీణాదాస్ | ఉమాసుధీర్ | రమాదేవి లంక | వాసిరెడ్డి కాసిరత్నం | సరస్వతి రమ | అనురాధ పాండురంగ | ఉషా ఆర్ రెడ్డి | ఎ. జ్యోతిగౌడ్ | పి. పద్మావతి | చింతల పోశవ్వ | మీశ్రం తానుబాయి | సునీత కుమారీ | గుడేటి సరిత | డా।। ఎం.నిర్మల ప్రభావతి | డా।। సరోజ భుక్యా | భూదారపు శశికళ | సామల ఉమాదేవి



రాసకట్ల సంధ్య | వైష్ణవి సాయినాథ్ | ఎం.రాజ్యలక్ష్మి, కె. సంగీతకళ | మాధవి దూర్‌ప్తాబాయి | మర్సకోల కళావతి | గొట్టె కనకవ్వ | సమీనాబేగం | వసుంధరారెడ్డి | క్యూ జమలి | మండల మమత | బాసాని స్వేత | ఎ. స్వప్న | హరిదాస్‌పూర్ గ్రామానికి | జడి శిరీష | జి.ప్రియాంక | జీకే సంతోషిబాయ్ | పాకాల చైతన్య | వసీమా బేగం | చంద్రకళ కొట్టెం | సౌమ్య గుగులోతు | చుంచు అంజమ్మ

ఇప్పుడు సీఎం కేసీఆర్ ఇక్కడ మహిళా విశ్వ విద్యాలయం ఏర్పాటుపై బడ్జెట్‌లో ప్రకటన చేశారని, ఇందుకు మహిళల తరపున నేను సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు చెబుతు న్నానని తెలిపారు. గర్భం దాల్చిన ప్రతి మహిళ పోషకాహారంతినాలని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య లక్ష్మి పథకం తీసుకొచ్చి, వారికి మంచి ఆహారం అందిస్తున్నామని, అందుకు కృషి చేస్తున్న అంగన్వాడీలను మంత్రి సత్యవతి రాథోడ్ అభినందించారు. మహిళల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకుగాను 9 మంది ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి, ఇతర రాష్ట్రాలకు పంపించి అధ్యయనం చేయించినట్లు తెలిపారు. గర్భిణి స్త్రీలు, బాలింతలకు భోజనం, పాలు, గుడ్డుతో పాటు కేసీఆర్ కిట్ కింద నెలకు 2 వేలు రూపాయల చొప్పున 12 వేల రూపా యలు, ఆడపిల్ల పుడితే అదనంగా మరో వెయ్యి రూపాయలు కలిపి, 13 వేల రూపాయలు ఇచ్చి కిట్‌లో బ్రాండెడ్ వస్తువులు అందిస్తున్నారన్నారు. ఈ పథకానికి 1700 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం.

కళ్యాణ లక్ష్మి పథకం కింద 10.26 లక్షల మంది లబ్దిదారులుగాను దాదాపు రూ.9 వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు.

పోషకాహార లోపాన్ని అధిగమిచేందుకు కేసీఆర్ న్యూట్రిషియన్ కిట్ కూడా ఇస్తున్నామని, 7వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలికలకు హెల్త్ అండ్ హైజెనిక్ కిట్‌సన ఇవ్వాలని నిర్ణయిం చడం చారిత్రాత్మకమని, మహిళలకు రక్షణ కవచనంగా ఉండేందుకు సఖి కేంద్రాలు, భరోసా కేంద్రాలు మహిళల భద్రత కోసం అమలు చేస్తున్నామని ఇవి దేశానికి ఒక రోల్ మోడల్ అని మంత్రి తెలిపారు. మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ జనాభాలో సగభాగం ఉన్న మహిళలను సన్మానించుకోవడం కోసం మూడు రోజుల వేడుకలు జరుపుకోవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపుతో చాల మంది మహిళలను సన్మానించుకున్నామన్నారు.

మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా పని చేస్తున్నారని, ప్రతి మగవాడి విజయం వెనుక మహిళా ఉన్నట్లే ప్రతి మహిళా విజయం వెనుక కూడా పురుషులు ఉంటారన్నారు. రిజర్వేషన్ల వల్ల చాలా మంది మహిళలు రాజకీయాల్లోకి వస్తున్నారని, మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా మహిళా కమిషన్ పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ ఆకుల లలిత, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ శ్రీనివాసరావు, ప్రభుత్వ సలహాదారు శోభారాణి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో నిర్వహించిన కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ మహిళా సంఘాలకు (1859) రూ. 108.83 కోట్ల చెక్కును అందజేస్తున్న మంత్రి కే. తారకరామారావు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషన్ నిర్వహించిన కార్యక్రమంలో విశ్వేకను సత్కరిస్తున్న మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి తదితరులు.

## నేటి దృశ్యం

ఆమె మోసెను గంప
కష్టమును విదిలింప
గడచుగద ఆ కొంప
ఓ చిన్ని" దానా!"

బతుకు బొమ్మల మోత
రొమ్ము బిడ్డకు ఊత
శ్రమ శక్తి కొక దూత
ఓ చిన్ని "దానా"!





-కిలపర్తి దాలినాయుడు
7780589336

## విపుల





జీవన మార్గాన్ని
కాలం నిర్ణయిస్తుంది-
జీవన ప్రమాణాల్ని
బాల్యం నిర్దేశిస్తుంది!



-డా।।విప్లవ్‌దత్ శుక్లా
సెల్:9849185878

పుస్తక సమీక్ష

# విలక్షణ అభివ్యక్తితో.. వీణా వాణి కవిత్వం..!



"నిక్వణ" కవితా సంపుటితో సాహితీలోకంలో కవయిత్రిగా తమకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని పదిల పరుచుకున్న వీణావాణి గారు ఇప్పుడు 'శిలాఫలకం' పేరుతో మరో పుస్తకానికి జీవం పోశారు.. విలక్షణ అభివ్యక్తితో సాగే వీణావాణి గారి కవిత్వంలో.. పచ్చదనం పట్ల ఆమెకు ఉన్న మక్కువను చూడగలం.. మసకబారుతున్న మానవ సంబంధాలకు మెరుగులద్దే క్రమంలో.. ఆమె తాత్వికతతో ప్రకటించిన భావాలను గమనించగలం.. వస్తు ఎంపికలో నవ్యత.. శిల్పంలో చతురత.. అభివ్యక్తిలో విలక్షణతను చాటుతూ కవయిత్రి గాఢమైన భావాలకు చోటు కల్పిస్తూ... 70 కవితలను ఈ గ్రంథంలో పొందుపరిచారు. కవిత్వ సృజన పట్ల స్పష్టమైన అవగాహనతో.. అర్థవంతమైన ఆలోచనలను అక్షరాల్లో నిక్షిప్తం చేశారు..

"చినుకులు పడ్డ నేల చెక్కమీద
ఊట లేచినట్టు
కవిత్వం చదివినప్పుడల్లా
మెత్తబడుతుంటాను" అని

సవినయంగా ప్రకటించుకున్న వీణావాణిగారు.. వృత్తిపరంగా అటవీశాఖలో ఉన్నత అధికారిగా పనిచేస్తుండడం వల్ల.. ప్రతిరోజు నర్సరీకి వెళ్లడం.. తాము పొందే అనుభూతులను అందంగా.. కవితాత్మకంగా అక్షరాల్లోకి ఒంపి పాఠకులను మెప్పించడం అభినందనీయం..

భిన్న నయనాలతో.. పరుచుకొనో-నిలబడో లేలేత మొక్కలు వరసలు కట్టిన పిల్లలా చూస్తుంటాయని చెప్పడం బాగుంది. "నర్సరీ" శీర్షికతో రాసిన కవితలో.. మొక్కల గురించి.. ఆర్ద్రమైన పంక్తులను పొందుపరిచారు.

"వీటికి అమ్మ పొత్తిలి లేదు.. నాన్న గొడుగు లేదు.. మొలకగా మొదలై.. మోడువారే దాకా ఒంటరి పోరాటమే" అంటూ కొత్త కోణంలో ఆవిష్కరించారు.

"అవి ఇక్కడ
ఒద్దికగా నిలబడి
పక్క పక్కనే ఉన్న స్నేహితులతో ఏం మాట్లాడుతాయో
అర్థం చేసుకోవాలని అనుకుంటాను" అని కవయిత్రి వీణావాణి గారు మొక్కలతో మమేకమైపోవడం బాగుంది. వృత్తిధర్మం నిర్వర్తిస్తూనే.. ప్రవృత్తిపరంగా తమ అనుభవాలను.. అనుభూతులను కవిత్వీకరించడం విశేషం.

"పచ్చని సంతకం" కవితలో.. కిటికీ తెరిచి చూశాను.. అడవిలోకి దూరిన చందమామ.. ముడుచుకున్న ఆకుల మధ్య చిన్నబోతోంది.. దిక్కులేని మేఘం.. చెట్టును వెతుక్కుంది. వర్షం బయటే కాదు.. లోపల కూడా.. పూడుకున్న గాయాల గట్ల మీద చిన్నగా తలెత్తుకున్న విత్తనం.. నేను ఉండవలసిన చిత్తడి నేల మీద చేయనున్న పచ్చని సంతకం.. అంటూ ఆలోచనాత్మకంగా ముగింపునిచ్చారు.

"దొండ పందిరి" కవితలోనూ కవయిత్రి తమకు చెట్టుతో ఉన్న అనుబంధాన్ని.. చెట్లపై ఉన్న మమకారాన్ని.. చక్కగా ఆవిష్కరించారు.. ఈ కవితలో.. చాలా రోజుల తర్వాత ఇంటికి వెళ్లిన సందర్భంగా.. అప్పుడెప్పుడో కుదురుకుని పందిరి చుట్టూ అల్లుకున్న దొండచెట్టుతో ఉన్న బంధాన్ని నెమరువేసుకుంటూ.. మే నెల వడగాలులకు నీరసించిన దొండ చెట్టు తన్నుతాను తగ్గించుకుంటూ ఒదిగిపోయే సన్నివేశాన్ని కవితాత్మకంగా దృశ్యమానం చేశారు. చెట్టు ఏడ్చింది.. నేను వాడిపోయాను.. చెట్టు కుంగిపోయింది.. నేను మథనపడ్డాను.. వంటి పదబంధాలు చక్కగా కవితలో ఒదిగి పోయాయి.

జూన్ నెలలో చివరివారం వానకు కొత్త ఆకులతో పచ్చని తావుగా మారడం.. అంతలోనే పురుగుల బారినపడి పక్షం రోజుల్లోనె చెట్టు జల్లెడలా మారడం.. పక్షులొచ్చాయి.. కొన్ని పురుగులను తిన్నాయి.. కొన్ని పురుగులు సీతాకోక చిలుకలై నాయనీ.. ఆగస్టు మాన వానకి మళ్లీ చెట్టు నీళ్లోసుకుంది.. వేలాడుతున్న పిందెలతో చెట్టు నిండు చూలాలు అంటూ కొనసాగించిన తీరు ఆమె కవితా పటిమను చాటేలా ఉంది. తెగులు సోకడం.. మళ్లీ వానకు చెట్టు కడగబడిందనీ.. ఆ వెనకే ఎండ తెగులు మంటకు ఆకు రాలిందంటూ రాస్తూ చెట్టు పోరాడుతోంది.. నేను కూడా అనడంలోని కవయిత్రి ఔచిత్యాన్ని అభినందించి తీరుతాం.. కవితాత్మకంగా దొండ యొక్క జీవన ప్రస్థానాన్ని ప్రశంసనీయంగా ఆవిష్కరించడంలో వీణావాణి గారు సృఫలీకృతులైనారు.

"గేటెడ్ కమ్యూనిటీ" కవితలో.. ఆధునికత మోజులో.. నగరం అష్ట బాహువై.. చుట్టూ వున్న రేగడి నేలనీ.. గడ్డి మోపు గుట్టల్ని మింగుతోందని వాపోయారు.

నగరం పెరుగుతూనే ఉంది
అయినా తన విశాల హృదయంలో
ముత్యాలు తొడిగిన వీధి గుమ్మాల నడుమ ఎక్కాబుడ్డీకి చోటు లేదని వ్యాఖ్యానించారు. నగరాల్లో ఎవరిలోకంలోకి వారి మునక ముందు తరాల సమసమాజ సాహసం ప్రశ్నార్థకమే అన్న అర్థం ధ్వనించేలా ఆలోచనాత్మక ముగింపునిచ్చారు.

"దావానలం" కవితలో.. నిశ్శబ్దంగా ఆకు నేల రాలింది.. కొత్త ఆకు తల ఎత్తి చూస్తోంది.. గాలి చాటింపు తప్ప.. వాటి గమనపు గుణం మౌనమేనని తేల్చి చెప్పారు. 'విత్తుతో చేసిన కరచాలనం మొదలు పోటెత్తిన వరదలకు.. చెట్టు వేళ్ల సందున నక్కి రూపం నిలబెట్టుకుంది.. కానీ ఆ మట్టీ ఏమీ చెప్పలేదు' అన్న పంక్తులు కవిత యొక్క గాఢతను పెంచాయి.

"టెర్మినేటర్ సీడ్" కవితలోని ఆరు ఖండికలు బాగున్నాయి..'బడిపిల్లల'ను ఉన్నతంగా చిత్రిస్తూ రాసిన ఈ కవిత అందరినీ ఇట్టే ఆకట్టు కుంటుంది.

పరనిందలూ పల్లేరుకాయలూ ఏరుకోలేరు కనుకనే ముళ్లు మొలవని వెలుగు తీగలై పోగలరని.. నిన్నటి మన ఆనవాళ్లు రేపటి పొద్దుపొడుపుల్ని గెలుచుకునే పిల్ల కలువలు వాళ్ళు.. బడిపిల్లలు వాళ్లు.. అంటూ ముగించడం బాగుంది. బడిపిల్లల్ని మల్లెమొగ్గలు వాళ్లు.. గ్రీష్మ వనాల తొలి చిగుళ్లు అని ఆవిష్కరించడంలో ఆమె ఉత్తమ వ్యక్తిత్వాన్ని చూడగలం.

అంబరాన్నంటే సంబరాలతో నేతలు శిలాఫలకాలను ఆవిష్కరించి.. ఆ తర్వాత వాటి జోలికిపోని ఎన్నో గాథలను మనం చూస్తుంటాం.. ఇదే క్రమంలో కవయిత్రి వీణావాణి గారు "శిలాఫలకం" పేరుతో రాసిన కవితలో.. ప్రజా ప్రతినిధుల నిర్వాకాన్ని ఎండగట్టారు.. "నా మీద కప్పిన మేలిముసుగు తీస్తుంటే.. ఓహ్.. ఎంత మురిపెం అది"... అంటూ శిలాఫలకం స్వగతాన్ని ఆవిష్కరించారు. "నన్ను మొదటి మెట్టన్నారు.. చరిత్ర అన్నారు.. మాటల ద్వారా పంచదార చిలుకలు పంచారు.. పత్రికల కోసం బొమ్మలు దిగారు.. మెల్లి మెల్లిగా వెళ్లిపోయారు.." అదే పోవడం.. మళ్లీ ఎవరూ రాలేదని చెప్పడం బాగుంది.. నిరాదరణకు గురైన.. శిలాఫలకం అనాథగా మారిన వైనాన్ని కవితాత్మకంగా తెలియజెప్పారు. చుట్టూ లేచిన పొదలు.. ఆకుపచ్చని దుప్పటి.. చుట్టాయని.. మట్టి మోకాళ్లు కప్పిందని.. శునకాల లఘుశంక వెక్కిరిస్తుందని అంటూ రాసిన పంక్తులు కవయిత్రి చతురతను చాటేలా కొలువుదీరాయి. ఒంటిమీద రాతలు అరిగిపోయినా.. ఏకాకిలా.. ఇలా ఎన్నాళ్లు మూలగవలసి ఉందో! అంటూ శిలాఫలకం మనోగతాన్ని అక్షరాల్లో అర్థవంతంగా బంధించారు. ఈ కవితలో కవయిత్రి యొక్క సృజనాత్మక ప్రతిభను.. ఔచిత్యవంతమైన పదబంధ ప్రయోగాన్ని చూస్తాం..

'సౌందర్యశాల', 'ఎండుకళ్లు', 'అంతర్ముఖం', 'రక్ష రేఖలు', 'పిపీలికం', 'గాజు పూలు', 'మళ్లీ ఒకసారి', 'నిష్క్రమణ', 'అబద్ధం-నిజం' తదితర కవితలు గ్రంథానికి శోభను కూర్చాయి. ద్రవించని కర్పూరం బిళ్లలా.. కొన్ని ప్రేమలు మండిపోవచ్చు.. కాలిన గుర్తు పడ్డ గుడ్డలా మనసు ఏడ్వనూవచ్చు అంటూ "ఫలించని పుష్పం" కవితను తీర్చిదిద్దిన తీరు బాగుంది.

తప్పని సంఘర్షణల నుంచి తప్పించుకోవాలనుకున్నా.. తప్పుకోలేక.. నానుంచి నేను తప్పిపోయానంటూ "తప్పిపోయాను" కవితను రూపుదిద్దారు. అసలు తప్పిపోవడమే జీవిత ఎముక మూలుగైనప్పుడు కొత్త పొద్దు మొలుస్తున్న ప్రతిసారీ.. ఇంకా కప్పిపోతూనే ఉన్నారని చెప్పడంలోని కవయిత్రి యొక్క ప్రతిభను ప్రశంసించి తీరుతాం. 'నిద్ర లేవండి' అంటూ రాసిన కవిత సందేశాత్మకంగా మలచబడింది. ఆర్ద్రమైన భావాలకు చోటు కల్పిస్తూ రాసిన ఈ కవితలో తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్న ఆకాంక్షను ప్రకటించారు. పసికందులపై జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో పెట్టుకుని.. నేడు తల్లిదండ్రులు అభద్రతా భావానికి తెర దించి.. కామంధ కబందుల్ని కత్తిపీటలకు ఎక్కించండంటూ పిలుపునిచ్చారు.

'సావాసి' కవితలో కవయిత్రి తమ తాత్వికతను ప్రదర్శించారు. ముడిపడే బంధాలు.. వడిపడే పాశాలు.. విడిపోని స్నేహాలు.. విశుద్ధ గీతాలని తేల్చి చెప్పారు.

ఇలా కవయిత్రి వీణావాణి గారు భిన్నమైన వస్తువులను ఎంపిక చేసుకుని.. విభిన్నమైన శైలిలో అభివ్యక్తీకరించి.. అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. వీణా వాణి గారి కవిత్వంలో ఆమె ఉత్తమ వ్యక్తిత్వం.. సున్నిత మనస్తత్వం.. లోక పరిశీలనం.. అడుగడుగునా కానవస్తుంది. సామాజిక చైతన్యం కోసం ఆమె పడే ఆరాటాన్ని చూడగలం.. ఆమె మనోఫలకంపై నర్తించే ఆలోచనలను కవితాత్మకంగా "శిలాఫలకం"లో నిక్షిప్తం చేయడానికి ప్రయత్నించడం ప్రశంసనీయం.. ఆమె కవిత్వంలో జీవితముంది.. జీవం ఉంది. అన్నింటికి మించి.. వృత్తిపరంగా తాము పొందే అనుభూతులను.. అక్షరాల్లోకి ఒంపి మెప్పించే.. సృజనాత్మక శక్తి ఉంది.

పేజీలు : 151, వెల : రూ.150/-
ప్రతులకు : సిరుమల్ల హరికృష్ణ,24-3-29,
దర్గా - ఖాజీపేట - హన్మకొండ - 506 003
09951331122






- దాస్యం సేనాధిపతి
సెల్: 94405 25544

## మహిళ నీకు వందనం

ఏకిలివారంగా లేసి
వాకిలూడ్చి,అలుకేసి
రంగు,రంగుల రంగవల్లులను
రమణీయంగా అవనికద్ది
ఆనందపడును అంబుజాక్షి..!

వంటపని,పెంటపని చేసి
ఒంటిని శుభ్రపరచుకొని
చంటి పిల్లలాకలి తీర్చి
పతిని ప్రేమతో సాగనంపి
తను కొలువుకు సాగును..!

పని ఒత్తిడెంతయున్న
కానారానీయవు మోమున
చిరునవ్వును చిందిస్తూ
కురిపిస్తావు ప్రేమను..!
మరిచిపోతావు శ్రమను..!!

ఆదరిస్తావు అమ్మలా
చెరదీస్తావు చెలియలా
అండగుంటావు ఆలిలా
అన్నం పెడతావు చెల్లిలా
మహిళా వందనం..!
మాతృమూర్తి నీకు వందనం..!!

నీవు లేనిదే
ఏ పని సాగదు
నీవు రానిదే
ఏది ముందుకు కదలదు
సకల కర్మలలో నీవే
సహనమూర్తివి తల్లి..!
త్యాగానికి రూపం
కల్పవల్లి..!!



-పసుల.శంకర్
9542181301

## మహిళ

మహిన వెలసినట్టి మమతల మారాణి
బుద్ధులెన్నొ చెప్పు పుణ్యమూర్తి
అన్ని పనులుజేయునలుపు లేకుండను
సబల నేటి మహిళ అబలకాదు !!.
అత్తవారియింట నణిగిమణిగివుంటు
మెప్పుపొందజూచు మెట్టినింట
విసుగునొందకుండ వినయంగమెదులును
సబల నేటి మహిళ అబలకాదు!!.
ఆలిగాను చేయునామె సేవలుయెన్నొ
ఇంటి దీపమయ్యినింతి వెలుగు
కంటిపాపలాగ కాచు కుటుంబాన్ని
సబల నేటి మహిళ అబలకాదు!!.
ఇంటిలోనిపనులు యిగురంగ జేయుచూ
చక్కదిద్దుచుండు సతతముగను
బాధ్యతగనుతాను బంధాలుగాపాడు
సబల నేటి మహిళ అబలకాదు!!.
సద్గుణములనేర్పు సంతానముకుతాను
పొదుపునేర్పి వారినదుపు నుంచు
విద్యయొక్క విలువ వివరంగజెప్పును
సబల నేటి మహిళ అబల కాదు!!.
ప్రగతి బాటలోన పయణింప జేయుచూ
బోధ పరచుకుంటు ప్రోత్సహించు
బుజ్జగించు కుంటు బుద్ధులెన్నో చెప్పు
సబల నేటి మహిళ అబల కాదు!!.
పదవులేవియైన పాటవముగజేయు
పట్టుదలగలిగిన పడతితాను
విధుల నిర్వహించు విజ్ఞతామూర్తియే
సబల నేటి మహిళ అబల కాదు!!.
జ్ఞానసుధలు పంచు జ్ఞానవాహిని తాను
విశ్వతేజమయ్యి వెలుగు చుండు
అన్ని కళల యందునాసక్తి కనబర్చు
సబల నేటి మహిళ అబల కాదు!!

-అన్నాడి జ్యోతి
94407 08866





# వెయ్యిమంది రచయిత్రుల కూటమి 'అక్షరయాన్'

మహిళా దినోత్సవం సందర్భంగా రాసిన కవితలు..

## మహిళ

దేవుడికి కూడా జన్మ ఇచ్చే అవకాశం ఒక్క ఆడదానికే ఉంది.సృష్టి కి మూలం ఎవరు అంటె సమాధానం ఏదైనా ఆసరా ఇచ్చిన అవని అని ఓ అందమైన ప్రపంచానికి సృష్టి కర్త అని నేనంటాను. ప్రతి దాన్ని ఎంతో ఓర్పుగా ,నేర్పుగ తీర్చిదిద్ది ఎన్నొ ప్రాణులకు ఆధారంగ నిలిచింది తానె కదా.....

ఓర్పు ఎక్కువ. అలా అని భయపడే మనస్తత్వం కాదు. భయపెట్టే మార్గాలు ఉన్నా మంచితనం తొ సాధించాలి అనుకుంటావు. అవతలివారికి అన్యాయం చేయాలి అని అనుకోవు. గెలవాలనే పట్టుదల ఎక్కువ దానికోసం సమయం వెచ్చిస్తావు. అహంకారం ఉంది దాన్ని కనపడనీయక పరదా కప్పేస్తావు.

లోకంలో నీకు పడనివారే లెరంటావు వయసుతో సంబంధం లేదంటావు. నీకు నీవే అంచనా వేసుకుంటావు. ఎదుటివారిని అంచనా నాకెందుకు అంటావు. పేరు, ఊరు మారితే నువ్వు నువ్వే గాని వేరొకరు కారు....

కదం తొక్కి కదలమంటూ, ఓటమంటే ఏమిటి అంటూ సూటి ప్రశ్న వేసి ముందుకు సాగమంటావు. హిమజ్వలితం నీలో నిండి ఉన్న స్ఫటిక రేణువల్లే ముందుకు కదులుతావు....

ప్రేమను ఏరులై పారిస్తూ, నదిలా అందరి ప్రాణం నిలుపుతూ, సముద్రుడితో కలిసి ఆనంతజీవరాసులకి ఆధారం అవుతూ, వృక్షాల కుదుళ్లకు బలాన్ని చేకూరుస్తూ, మరలి రాని కాలానికి మరువలేని జ్ఞాపకంలా తన ఒడిలో ఆడుకునే ప్రతి ఒక్కరు తన బిడ్డల ఆదరించే మంచి మనసు ఇంకెవరికి ఉంటుంది....

ముచ్చటగా మూడు కాలాలను బహుమతిగా ఇచ్చావు. అందానికి, ఆనందానికి అర్థం నువ్వన్నావు.

ఇంతటి ప్రత్యేకతలు కల్గిన మహిళ స్థానం ఎక్కడ...?

ఆడపిల్ల అంటే అలుసు ఎందుకు అన్నింటిలో మేటిగా నిలిచి నీకు దీటుగా నిలిచిందన....?

లేక తల్లిగా నీకు సేవ చేసిందన....?

అందరం అవని బిడ్డలమే ఆ సంగతి మరచి ఎందుకు ఇలా భేదభావం చూపుతారు...?

అంతరిక్షానికి ఎగిరిన చులకనభావంతో చూస్తూ సంఘం లో విలువనోచుకొని స్త్రీలు ఎందరో....

అన్నింటికీ ఆడదే ఆధారం అంటారు.

చదువుకున్న వారి సైతం తమ అభిప్రాయాన్ని మార్చుకోరు. చులకన భావం వీడరు.

మాటల్లో, స్టేజిమీద చాలా చెబుతారు కానీ చేతల్లో మాత్రం శూన్యం.

అందలం ఎక్కితే అహం అంటారు. పరిమితం అయితే చేతకాదు నువ్వు ఆడదానివి అంటారు. అనంతమైన విశ్వంలో తన ఆనవాలు కాపాడుకునే దిశగా సాగుతుంది మహిళ. ఆమె శక్తి సామర్థ్యాలను కూడగట్టుకొని సమాజంపై యుద్ధం చేస్తుంది. అలవాటు అయిన ఓటమి ఆమె విజయం కోసం వేచిచూస్తోంది. ఇంటా, బయట అంత తానే అంటూ సాగిపోతుంది. ఎదలో దాచిన భడబాగ్ని ని చల్లార్చేందుకు ప్రయత్నిస్తోంది.

కదలమంటూ కదం తొక్కుతూ ఎంతోమందికి బాసటగా,బాటగా నిలుస్తోంది.

చరిత్ర పాఠం లో తన స్థానం నిలుపుకునేందుకు శాయశక్తులా శ్రమిస్తోంది.

మాతృహృదయం కి వందనం, స్త్రీ శక్తికి వందనం, అవని తల్లికి వందనం....

పి.విశాలాక్షి
ఊరు ; సికింద్రాబాద్

## గమనం

ఎన్ని సంఘటనలు
ఎన్ని దుర్మార్గాలు
ఎన్ని ఆక్రమణలు
ఎన్నటికీ తరగవేం
నేనిక యుద్ధాన్నే.

ఎన్ని కన్నీళ్లు
ఎన్ని ఆవేదనలు
ఎన్ని సంఘర్షణలు
ఎంతకీ ఆగవేం
నేనిక ప్రళయాన్నే.

ఎన్ని ఆలోచనలు
ఎన్ని వ్యూహాలు
ఎన్ని కుతంత్రాలు
అన్నీ నామీదే
నేనిక విచ్చుకత్తినే.

ఎంత నయవంచన
ఎంత నటన
ఎంత కుళ్ళు
కుట్రలన్నీ నా మీదే
నేనిక పోరాటాన్నే.

సహనం నశించి
ఆవేశం ఆవహించి
అస్తిత్వం కోసం
నన్ను నేను మార్చుకున్న
నేనిక స్వయం సిద్ధని

-డా. సమ్మెట విజయ
సికింద్రాబాద

## మహిళ

తేటగీతి పద్యము:
అతివ నెగతాళి చేయుచు నందమైన
పదతి కోరుదు రెందరో ప్రాయ మందు
మేలి ముసుగె ధర్మంబని మినుకు జూపి
పరిత పించెద రితరుల వనితకొరకు

×××

ఆటవెలది పద్యము:
మోము దాచి వెలుగు ముఖముపై పడనీక
మాన సమున నున్న మమత నణచి
చెలియధర్మ మనుచు సేవలు జేసినన్
గాంచ రెవరు నీదు ఘనత మహిని

-వి.నాగజ్యోతి
ఊరు- ఘజియాబాద్ (ఉత్తర్ ప్రదేశ్)

## ప్రకృతివి నీవే

సీమంతపు సౌభాగ్యాలను
పూబంతుల సుగంధాలను
అద్దుకున్న గర్భస్థ శిశువు
చిట్టి పాపాయిగా పుడమి పైన
అమ్మ కలల పంటగా
అష్టలక్ష్మి లా జన్మించగా
మాఇంటి వెలుగు మాతల్లి యనుచు
ఇంటిల్లిపాది ముదమెంతొ పొందగా
నెలనెలా పెరిగేటి నెలవంకలా
బుడిబుడి నడకల బాలమయూరిలా
నట్టింట చిరు మువ్వల సవ్వడితో
శ్రీలక్ష్మి దేవిలా సిరుల పంటయి
ముద్దులొలుకు చిలుక పలుకులతో
అందరి హృదయాలను పులకింప చేసి
ఆటపాటలతో అలరించి
ఆడపిల్లగా
అచ్చట ముచ్చటలు తీర్చుకుని
కౌమారదశ యందు
అడుగు పెట్టినది అలివేణి
ఇంటికే కళ తెచ్చిన ఇంతి చామంతి
ఆటపాటలతో అలరించి మురిపించి
రంగురంగుల రంగవల్లులను తీర్చి
పూలచెట్లను మురిపెముగ పెంచి
ప్రకృతిని తనలో నింపుకుని
సుమనోహర దరహాస చంద్రికలతో
ఆ ఇంట వెన్నెలలు కురిపించి
జడనిండ పూలతో శ్రీదేవిలా మారి
కరకమలముల పండిన గోరింటతో
కావ్యకన్యకలా,కలలరాణిలా పెరిగి
అత్తవారింట అడుగు పెట్టిన అతివ
మెట్టినింట
దీపము వెలిగించిన కొత్తకోడలుగ
అర్థనారీశ్వర తత్వమును అలరించుకుని
భర్త బాధ్యతలను సరిగ పంచుకుని
కన్నతల్లిగ ఇంటి వారసులకు జన్మనిచ్చి
సంస్కారవంతులైన బిడ్డలుగ తీర్చి
స్త్రీ జన్మనే శతవర్ణ శోభితముగ జేసిన
నీ జీవితమే జగతికి మూలమమ్మ...
నీవు లేనిది అవని లేదనుట
నిజము గదమ్మ....

-డా.పాతూరి అన్నపూర్ణ.

## మహిళ

మన భారత దేశంలో
స్త్రీత్వానికి గొప్ప ఔన్నత్యముంది
ఎక్కడ స్త్రీ ఆరాధింపబడుతుందో
అక్కడ దేవతలుంటారు!.

మన దేశ ఔన్నత్యానికి
వివిధ రంగాల్లో కృషిచేసిన
స్త్రీమూర్తులు ఎందరో ఉన్నారు.
వీర నారీ మణులు
ఆనాటి ఝాన్సీ లక్ష్మీభాయి,
రుద్రమదేవి.
మహావీరుడైన శివాజీని తీర్చిదిద్దిన
మాతృమూర్తి జిజియాభాయి!
ఈ యుగంలో ఇందిరమ్మ,
దుర్గాభాయి దేశ్ముఖ్,
కరుణామయి మదర్ థెరీసా
ఇలా ఎందరో మహనీయులు,
వీరంతా మనందరికీ ఆదర్శమై
చిరస్మరణీయులై నిలిచారు!

ఇటువంటి పుణ్య భారతావనిలో పుట్టిన
ఓమహిళా నీకు వందనమమ్మా!

స్త్రీ ఒక కరుణా శిఖరము.
ఆత్మవిశ్వాసానికి అసలైన తార్కాణమై,
ఆత్మను మించిన పరమాత్మగా,
రేపటితరానికి ఆదర్శమై చరిత్రలో
తరగని మహావృక్షమై నిలుస్తుంది!

సంస్కరణోద్యపు మహిళాభ్యున్నతికై
జన చైతన్యమై స్త్రీ జాతి సమాజానికి
మహాత్మురాలవుతుంది!

అనుక్షణం ప్రసవవేదన అనుభవించే
మాతృమూర్తి వైన నిన్ను ప్రతీసారీ
గుర్తుచేసుకోవడం భగవద్గీతను
గుర్తుచేసుకోవడం లాంటిదే!

స్త్రీ మూర్తి ప్రేమలో అమృతమే దొరుకుతుంది
ఆమె ఒక తెరిచిన పుస్తకం
ఆ పుటల్లో నేర్చుకోదగిన
జీవిత పాఠం ఎంతో ఉంది
అవి దిక్సూచిలా నిలిచి
ప్రగతికి బాటలు వేస్తాయి!

భువిలోని అద్భుతం స్త్రీమూర్తే!
చలించని దైవతత్వంతో అన్నీ భరిస్తుంది
మౌనమే ఆభరణం అంటుంది!

స్త్రీ గొప్పతనాన్ని బ్రతికిద్దాం
భవిష్యత్తుని వెలిగిద్దాం!!

-తాతిరాజు లక్ష్మి
ఊరు: పూణె
(మహారాష్ట్ర)

## మహిళంటే

మహిళనీటే ధైర్యము
మహిళనీటే స్థైర్యము
ఆది శక్తి రూపమైన
మహిళనీటే శౌర్యము!!

సృష్టికి మూలం మగువ
సృష్టికి జీవం మగువ
సుందర సుమనోహర
సృష్టి గమనమే మగువ!!

సద్గుణాల రూపము
సౌశీల్యపు దీపము
మహిళే గా సాటిలేని
ధరణి లోని తేజము!!

మంచి పెంచు మహాలక్ష్మి
సిరులు పంచు శ్రీలక్ష్మి
గృహమే స్వర్గ మగును
చెంత నున్న గృహలక్ష్మి!!

అమ్మ తనము పంచును
అనురాగము పంచును
మహిళే గా జీవితాన
మాధుర్యము పెంచును!!

అద్భుతముగ నడిపించును
మార్గాన్నే చూపించును
మహిళ రూప మందు నిల్చి
విజయాలను సాధించును!!

శ్రమ బాణం సంధించును
స్వేదాన్నే చిందించును
త్యాగానికి చిహ్నమై
అనునిత్యం తపియించును!!

ప్రేమామృతహృదయాలు
జ్ఞాన కాంతి కిరణాలు
మహిళా మణి హారాలే
జాతి ఖ్యాతి నిలయాలు!!

-వనజ సంతోష్
అదిలాబాద్

## అష్ట భుజి మహిళాశక్తి

సృష్టికి మూలం మగున
జగతికి వెలుగే జాణ
ఇంటికి దీపం ఇల్లాలు
శక్తికి రూపం సతియే.

కంటికిరెప్పలా గాచేది
పంటిబిగువబాధదాచేది
పుట్టింటికి మహాలక్ష్మి
మెట్టినింటికి మహా రాణి

అమ్మగా లాలిస్తూనే
గమనాన్ని చూపిస్తుంది
గోరుముద్దలు తినిపిస్తూ
నడతను నేర్పిస్తుంది.

చందమామ నుచూపిస్తూ
చల్లదనాన్ని కురిపిస్తుంది
అడుగులోఅడుగై
దిశానిర్దేశంచేస్తుంది

పొద్దుపొడుపుమొదలు
సద్దుమణిగేవరకు
అహరహముపనిచేస్తూ
అన్నులమిన్నగానిలుస్తుంది

భాగస్వామికిచేదోడుగా
ఆర్థిక స్వావలంబన నిస్తూ
పురోగతికి బాటలు వేస్తూ
పునర్నవమునుసృష్టిస్తుంది.

గగనంలో విహరిస్తూ
అద్భుతాలు సృష్టిస్తూ
పర్వతారోహణ చేస్తూ
పదిమందికి స్ఫూర్తి నిస్తూ

దిగంతాలలో నిలుస్తూ
దేశ ఖ్యాతిని పెంపొందిస్తూ
మానవత్వాన్ని స్ఫురిస్తూ
అందరికి మణిహారం మగువే

-దేవరాజురేవతి
ఆసిఫాబాద్, కమ్రంభీమ్ జిల్లా

## దీపస్తంభం

మానసంలో ఎగిసిపడే
కల్లోల ఆలోచనల కెరటాలను
మనసులోనే అణచివేసి
కలుపుకుంటూ...!
పాదాలను స్పృశించి పరవశం కలిగించే అలల్లా
తన తీయని మాటలతో మురిపిస్తూ...!
ఎదురయ్యే ఆటుపోట్ల సమస్యలను ఎదుర్కొంటూ...!
ఆణిముత్యాల వంటి మధురానుభూతుల రహస్యాలను
అట్టడుగున దాచుకొంటూ...!
ఆలోచనల హోరుతో మెదడు సముద్రంలా ఘోషిస్తున్నా...
ఏకకాలంలో అనేక పనులను చక్కబెడుతూ...!
అప్పుడప్పుడూ తాకే సంతోషపు మాలయమారుతాన్ని
ఆస్వాదించి పలకరిస్తూ...!
సంక్లిష్ట పరిస్థితుల్లో
పరిష్కారాల వెలుగులదారి చూపుతూ...!
భావోద్వేగాలను స్థితప్రజ్ఞతతో నిలువరించి
కుటుంబానికి దీపస్తంభమై నిలిచే అతివ...!!!

-చంద్రకళ దీకొండ,
9381361384

## అమ్మ మనసు

అవును నా చిట్టితల్లి వెళ్తుంది దూరంగా....
నాకు దూరంగా ..
గుండె నేవరో లాక్కెళ్తున్నట్లుంది.....
నిజమే
నిన్న మొన్నేగా బడినుండి వస్తూనే
అమ్మ కాసేపు కనిపించకపోతే....
దిగులుగా ఇల్లంతా వెతికినా అమ్మాయి.....
ఈరోజు పెళ్లి పేరుతో నాకు దూరంగా వెళ్తుంది
వెళ్తూ వెళ్తూ అంటుంది....
ఏడవకే..
మా అమ్మకదూ!
అమ్మనయెందుకు మళ్లీ ఇక్కడికేగా వస్తాను
అన్నట్లుగానే నా చిట్టితల్లి మరో చిట్టితల్లికి అమ్మయింది
ఇప్పుడు మళ్లీ నాకు దూరంగా వెళ్తుంది
ఒంటరిగా కాదు మరో అమ్మగా వెళ్తుంది
ఇప్పుడు కూడా అంటుంది ఏడవకే వస్తూనే ఉంటాగా....
అవునూ.......
తను ఇక్కడుండాలి కదా!
అక్కడికెందుకు వెళ్తుంది???
"పెళ్లి " అనే వంకతోతనని
దూరంగా పంపాము
కదా!...... వెళ్తుంది....
వెళ్లాలని లేకున్నా.
నేనేదుస్తానని
తన మనసులో బాధను
కనిపించనీయకుండా ప్రయత్నిస్తుంది....
కానీ ..
కళ్ళు మనలను మోసం చేయలేవుగా
"కళ్ళనిండా నీరు ..పెదవులపై చిరునవ్వుతో"
అమ్మా వెళ్ళొస్తా.. అంటూ వెళ్తుంది...
నాకు దూరంగా.....
"నా మనసును కూడా తీసుకెళ్తూ......"

-వేముల ప్రేమలత.
హైదరాబాద్.

## అత్తయే అమ్మ అత్తమ్మ

ఓకోడలా రేపటి నీఆశలకు అత్తేగ నీకు పందిరి
పదినెలల మోత ఆ అత్తకలల గర్భఫలం.

ఆశల పొత్తిల్లలో కోటి కోర్కెల అపురూపం
ఆ రూపం లాలించి పాలించి మురిపాల
పెంచి పోషించి తాను నీకు అందించు
నేటికోడలా రేపటత్త వంశవృక్షపు దాత.

ఓఅతివ నీప్రాణపతిని నీకుభద్రము నందించు
అత్తలోఅమ్మ అత్తమ్మగ తను చరించు దేవత
నిన్నటి తరం నీఆశలకు తను ఓ పునాదిగా
కనుపాపకు రెప్ప కాపలా కాచినట్టు.

అహో రాత్రుల్లు పగళ్ళు అనిర్వచనీయ
సేవజేసి నట్టితన సంతోషాల మనోఘనిని
వారసత్వపు పూవని పరిమళపు ధ్వనికి
నిన్నుతోడు నిల్పుతన వారసత్వపు ఝరిగ.

నమ్మికతో తనబిడ్డని నీసంరక్షణలో పెట్టి
తృపి త్రేన్పుదీయు చల్లని కనుల దీవించు
చక్కని మమతపంచి తన కన్నబిడ్డలో నిను
జూచి తనవంశ వారధిగ నిన్ను చేపట్టు.

తనదగు సర్వసానికి సారథిగ నిను నిల్పు
నీపసిబిడ్డల్లో తానో పసిబిడ్డగా బోసినవ్వుల
ఆడిపాడి మురిసి చిట్టి పొట్టి కథలు జెప్పి
నిక్కముగ నీతి నియమాల పాదును చేసి

నీపిల్లల రేపటి భవితకు తాను
ప్రేమామృత పందిరయ్యి జీవన
విలువల పరిమళాల
విరబూయించు అత్తమ్మ నీవమ్మగ దల్చ
అత్తమ్మకు అంకితం

- విజయ కుమారి
ఊరు :హైదరాబాదు
కలం: పేరు విహారి

## ఆడవారే ఆనందం

ఉదయం లేచినప్పటి వరకు
పరుగు పరుగున అన్ని పనులు తానై జేస్తుంది.
ప్రపంచ మొత్తము తనదే అనుకుంటూ
తనవారే తన జీవితమని అడుగడుగునా
అణగి మణగి వారి కోసం
జీవితం అర్పణ జేస్తూ నిలుస్తుంది.
జీవితమనే బాటలో అనందం పంచేది ఆడది
ఆమె లేని బ్రతుకు ఏదీ లేదు.
ఒంటరిగా మగవారు బతకలేరు.
ఒంటిరైన ఆడది తన పిల్లల కోసము
తాను బతుక గలదు.
ఆడది తన కుటుంబం తన వారు అంటూ
పరితపించి పోతుంది.
కొంచెం కూడా తనది అనక
తనవారి కొరకై తాను జీవిస్తుంది.
ఎదిగిన పిల్లల నడుమ తనక్షేమము
మరచి వారికై నిలుస్తుంది.
తాను క్రొవ్వత్తిలా కరిగిపోయి జీవితాన్ని ఇస్తుంది.

## ఆడవారే ఆనందం

ఉదయం లేచినప్పటి వరకు పరుగు పరుగున అన్ని పనులు తానై జేస్తుంది.
ప్రపంచ మొత్తము తనదే అనుకుంటూ తనవారే తన జీవితమని అడుగడుగునా అణగి మణగి వారి కోసం జీవితం అర్పణ జేస్తూ నిలుస్తుంది.
జీవితమనే బాటలో అనందం పంచేది ఆడది
ఆమె లేని బ్రతుకు ఏదీ లేదు.
ఒంటరిగా మగవారు బతకలేరు.
ఒంటిరైన ఆడది తన పిల్లల కోసము తాను బతుక గలదు.
ఆడది తన కుటుంబం తన వారు అంటూ పరితపించి పోతుంది.
కొంచెం కూడా తనది అనక తనవారి కొరకై తాను జీవిస్తుంది.
ఎదిగిన పిల్లల నడుమ తనక్షేమము మరచి వారికై నిలుస్తుంది.
తాను క్రొవ్వత్తిలా కరిగిపోయి జీవితాన్ని ఇస్తుంది.

-వి సంధ్యారాణి

## మహిళా నీకు వందనం

మహిళా నీకు వందనం
పుడమికే నీవు ఆభరణం
నీవులేని జగతి అంధకారం
వారసత్వమునకు నీవు మూలం
చరిత్ర పుటలు తిరిగేస్తే నీఆకారం
సర్వత్రా దర్శనీయం
ఆర్యాంబ లేకున్న ఆదిశంకరుల
అమృతవాక్కులేవి
జిజియాబాయి లేని
శివాజీ అయ్యేవాడా ఛత్రపతి
భువనేశ్వరి పెంపకాన నరేంద్రుడు
అయ్యేనా ప్రపంచ ప్రసిద్ధి
ఇటువంటి ధృవతారాల కనగలమా
భారతవర్షాన
పుడమిపైన, ఆకాశాన,అంతరిక్షాన
సర్వత్రా నీ వునికి లేని చోటేది
ఎన్నోరూపాల దర్శనమిస్తావు
అమ్మగా,అక్కగా,చెల్లిగా,భార్యగా,చెల్లిగా సకల పాత్రల
సాక్షాత్కరింతువు
వంశాభివృద్ధికి వారధినీవు
వ్యక్తిత్వ వికాస శిల్పివి
కుటుంబ సమన్వయ కీలకపాత్ర
నీదే అనటానికి సకలార్హతవు
ప్రాచీన ఆధునిక యుగాన నీపాత్ర
అమోఘం, అద్భుతం
అనురాగం, ఆప్యాయత, ఆదరణకు ఆలవాలం నీవు
నీ నడతను ఇటులే కొనసాగిస్తూ
భావితరాలకు మార్గదర్శివై
పలువురు ప్రశంచు పడతివై
ప్రగతి పథంలో ప్రయాణించు.

-శ్యామలా దేవి

## మహికే మకుటం మహిళా

మహిళా...నీవు దారంలా మారి
అల్లుకుంటావు ప్రతి ఒక్కరికి ఆధారమై.
మమతానురాగాల మల్లివి నీవు
మురిపాల పూలకొమ్మవీ..నీవు

కన్నవారికి ...అభయరేఖ
కట్టుకున్న వానికి,ప్రేమలేఖ
సంఘానికి సేవకురాలై
సమాజాభివృద్ధిలో...
తన వంతు పాత్రను పోషిస్తుంది.
అన్నింటా ముందుండి
అందరిని
విజయతీరాలు చేరేలా చూస్తుంది.

ఆకలివేళ గోరుముద్ద గా
మారుతుంది,
నీవు అలిగిన వేళ బుజ్జగిస్తుంది
బతిమాలుతుంది,
అయినా అలక వీడకుంటే,
ఆప్యాయంగా ఒక మొట్టికాయ పెడుతుంది.

నీ విజయాన్ని కోరే మొదటి వ్యక్తి తాను,
అది నీవందుకున్ననాడు,
ఆనందబాష్పాలతో నీవెనుకేతాను .
ఈ విషయం మర్చిపోకు,
ఆమెను నిర్లక్ష్యం చేయమాకు.

మహిళకు కావలసింది హక్కులు కాదు,
ఆమెను తనంత తానుగ
బతుకుతు, యెదగనిస్తే..చాలు.

అలా చేస్తే...ఆనందలోగిలి
నీ దరి చేరదా?
సమస్యలంటు లేని సమాజ
స్థాపన జరుకదా?
మహిళను ప్రేమించు...
అమృతం కురిపిస్తుంది.
కామించావో కాళికై చెండాడుతుంది.

అబల అని అలుసుగ చూడకు
ఆమే...రేపటి అమ్మ అని
గుర్తించు,
తనకోసం నీ స్నేహహస్తం
అందించు.

అమ్మగా లాలిస్తుంది ,పాలిస్తుంది.
సోదరిగా నీ మంచికోరె
నేస్తమవుతుంది.
భార్యగా నీకు సర్వం అర్పించి,
కష్టసుఖాలను పంచుకుని,
నీకై అనుక్షణం ఆరాటపడుతుంది.
నీ ఉన్నతిలోనే తన ఉన్నతంటు
సంతృప్తి పడుతుంది.

చదువు విలువ తెలిపి
చదువు నేర్పుతుంది,
బాధ పడేవేళ ఓదార్పు అవుతుంది.
నీ ఆనందాలవేళ నీ పెదవులపై
చిరునవ్వై నిలుస్తుంది.
యెన్ని కష్టాలైనా సరే,
కన్నీళ్ళ లో దాచుతుంది,
బయటకు కనిపించకుండా
జాగ్రత్త పడుతుంది.
కానీ,
తనకంటు యేమి కోరుకోని
నిస్వార్థజీవి "మహిళ,"
త్యాగలప్రతిరూపం "లలన"
చెలిమికి చిరునామా "అతివ"
ఆపదొచ్చినవేళ ధైర్యంగా
యెదుర్కొంటుంది "అబల"

అందుకే....లోకంలో యెప్పుడు
స్థిరమైనది ప్రేమ ఒక్కటే.
మరి ఆ ప్రేమంటే యేమిటో తెలుసా?
తానే.....మహిళా....మహిళా.

అందుకే...తనని యెదగనిద్దాం
తన యెదుగుదలని స్వాగతిద్దాం.
నీకు అండగా నేనున్నానని
భరోసా కల్పిద్దాం.
ఆమె అడుగులో అడుగువేసి నడుద్దాం.

సముద్రమంత గంభీరం ఆమె సొంతం.
అలసటన్నదే లేని రవిబింబం.
తాను కరిగిపోయె కొవ్వొత్తి కాదు,
ఆమె ప్రతి ఇంటి కాంతి రేఖ
అందరి పాలిట భాగ్యరేఖ.

మహిళా అందుకో వందనం
తరువువలెనె త్యాగజీవిగ
నిలిచిన నీకు అభివందనం.

-సుమతి సారంగపూర్కర్
నిర్మల్, గృహిణి.

## ఇద్దరమొకటై..!

ఏనాడో..
మనసు మొక్కలో చిగురించిన
లేలేత ఆశల పల్లవులు
ఏయేడో..
నయనాల మాటున విహరించిన
చిరుచిరు ఆశయ స్వప్నాలు
బతుకు పయనంలో..
పరిస్థితుల దాడికి దాగి
నిక్షిప్తమైన కోరికల సంపదలు
అందివచ్చిన వేళ హృదయం
అరవిరిసిన మందారమేగా!
నీ లోని ప్రతిభ నాకు గర్వసూచకమై
నా లోని అభిరుచి నీ కీర్తికి పునాదియై
నీ సమస్యలకు నేను శోధనై
నా గాయాలకు నువ్వు లేపనమై
ఒకరికొకరంగా సాగిన
వేళ జీవితం పున్నమిపాటేగా!
విచారం ముసిరిన విస్మయంలో
ఆలోచనలు రేకెత్తించిన సహచరి నేనై
లక్ష్యానికి దూరమై భారమైన కాలంలో
కార్యదీక్ష పట్టిన చెలికాడివి నీవై
ఆకాంక్షల సాకారం ఆగమించిన వేళ
సంసారం చిరునవ్వుల వరమేగా!
నా లోని లోపాలకు గురువువు నీవై
నీ లోని అనురాగానికి దాసిని నేనై
నా లోని సంకల్పానికి సారథి నీవై
నీ లోని శ్రమతత్వానికి సత్తువ నేనై
ప్రగతి దిశలో...
కలలు పండగా బతుకు పండుగే గా!
నీ ఆనందపదాలకు నేను పల్లవి రాస్తూ
నా అనుభూతుల చరణాలకు
నీవు రాగం శృతిచేస్తూ
గడిచిన మధుర క్షణాల గమకాలతో
రాబోవు విజయాల స్వరజతులతో
ఇద్దరమొకటై
సంతృప్తి సరిగమలను మీటుదాం

-అయిత అనిత
జగిత్యాల

జగతికి వెలుగు మహిళ
ఓ మహిళా అందుకొనుము
అభినందన చందనం
ఈ జగతికి నీవే వెలుగు
నీతోనే ప్రగతికి ముందడుగు
కష్టాల కడలిలో కన్నీరు వచ్చినా
బయటకు కనిపించనీయక
బాధ్యతలన్నీ నెరవేర్చుతావు
అమ్మగా అంతులేని ప్రేమను
అడుగడుగున పంచుతావు
ఏమని వర్ణించను నీ ఘనత
నీ గురించి వ్రాయడానికి
ఎన్ని కావ్యములైన సరిపోవు
సహనానికి మారుపేరు నీవు
ఇల్లాలిగా ఇంటికి వెలుగౌతావు
అమ్మగా పిల్లల కోసం పరితపిస్తావు
కుటుంబానికి అండగా నిలుస్తావు
కూతురిగా ప్రేమను అందిస్తావు
అక్కగా అండగా ఉంటావు
చెల్లిగా అనురాగాన్ని పంచుతావు
అమ్మగా గోరుముద్దలు పెడతావు
ఆలిగా సుఖాన్ని అందిస్తావు
కోడలిగా సేవలందిస్తావు
అత్తగా ఆప్యాయతను పంచుతావు
అమ్మమ్మగా స్నానము పోస్తావు
నానమ్మగా ఆటలాడిస్తావు
కవయిత్రివై కవితలు వినిపిస్తావు
ఉద్యోగివై విధులను నిర్వర్తిస్తావు
గురువుగా బోధన చేస్తావు
అన్నింటా ముందు నిలిచి
అందరి మన్ననలు పొందుతావు
ఓ మహిళా అందుకొనుము
అభినందన చందనం

-రావుల.చంద్రకళ
(విశ్రాంత ఉపాధ్యాయురాలు)
ఖానాపూర్, నిర్మల్ జిల్లా

## అతివ

ఆడది ..అన్నా అంతరిక్షంలో
అద్భుతాలు సృష్టించింది..
అబల అన్నా.. రణక్షేత్రంలో
వీరోచితంగా పోరాడింది
వంట ఇంటి కుందేలు..
నోబెల్ ప్రైజ్ సాధించింది..
గడప దాటి వచ్చి..
రామన్ మెగాసేసే..
సంపాదించింది..
సమాజం ఈ మేధా తనపు
సవాల్ని ఎదుర్కొన లేకనేమో
మొగ్గ గానే తుంచివేస్తుంది..
అమ్మ కాదు ఆమె బ్రహ్మే సుమా!
మమ్మీ అన్న పిలుపుతో
ఆ మమ కారం పై
వేటు పడింది
అమ్మతనం ఆదిలోనే
కాటు వేయబడుతుంది.
సమాజం సంప్రదాయపు
సంకెళ్లు
వేస్తూనే వుంది...
మధ్య, మధ్య మనుధర్మ శాస్త్రం
మననం చేస్తునేవుంది..
స్వాతంత్ర్య
పోరాట యోధురాలైనా ఆమెకు
అర్థ స్వాతంత్ర్యం
ఇవ్వనూ లేదు...
ఆడది తయారు చేయబడింది.
బానిసగా మలచబడింది..
బలహీన వర్గంగా
మలచబ డింది...
చెత్త కుండీ ల లో...
మురుగు కాల్వలలో..
ఆడ శిశువుల..
ఆక్రంద నలు ...
ఆశ్రమాలకు ఊపిరి
పోస్తున్నాయి..
ఓ పక్క బాల్యవివాహాలు..
ప్రేమ బలి పీఠా లు..
కాదంటే కర్కశత్వాలు..
దైవం తాను అన్ని చోట్లా
వుండలేక ఇంతమంది
అమ్మలను సృష్టించాడంటారు...
ఆదైవం కోసం చలం
మళ్ళీ పుట్టి చలనం
తేవాలా....
స్వాతంత్ర్యం స్త్రీకి
సంపాదించడానికి
మహాత్ముడు మరోసారి
జన్మించాలా...
మహిళల కోసం
మరో మహాప్రస్థానం
రాసేందుకు శ్రీశ్రీ
ఉదయించాలా.
ఆడపిల్ల ఉనికి
ప్రశ్నగా..కాక
ప్రస్తుత సమాజం
పరివర్తన దిశగా
పయనిస్తూ..
మహిళా సాధికారత
ఇస్తే ..ఆమెను ఆమే
కాపాడుకుంటూ...
ప్రపంచాన్ని పొత్తిళ్ళలో
వుంచి..పెంచి..
సరి కొత్త లోకపు
సృష్టి కర్త తానే
అని నిరూపించక మానదు....

-శ్రీ దేవి పాలకొల్లు
9989710800

## నేను....

అపూర్వ ప్రేమమూర్తి
"అమ్మ" కడుపులో నుండి
అవనిపై పడ్డ
అమృతకలశం నేను....
చిట్టిచిట్టి అడుగులతో
చిన్నిచిన్ని మాటల తో
నవ్వుల తుళ్ళింతలతో
ఇల్లంతా కలియ తిరిగిన
మువ్వల సవ్వడి నేను....
ఆశల పల్లకీలో ఊరేగే
కోటికాంక్షల కాంతులతో
వరునితో
ఏడడుగులు నడిచిన
నవయవ్వన సుందరి నేను ....
పునర్జన్మిస్తూ
పాలనవ్వుల
పసిడి భవితకు జన్మనిచ్చి
పరవశించిన
మాతృమూర్తిని నేను....
కాలం కలిసిరాక
కట్టె పాపై కరచినా
ప్రత్యక్షదైవం కక్షగట్టినా
నిత్యగాయాల
సహజీవనం చేస్తున్న
సహచరిని నేను.....
పురుషాధిక్య సమాజంలో
అత్యాచారాన్నై
ఆర్తనాదమై
అగ్నిలా రగులుతున్న
పోరాటాన్ని నేను ....
తల్లినై
చెల్లినై
చెలినై
ఆలినై
జీవిత పరమార్థమై
మిగిలిన ప్రాణాన్ని నేను ....
లోక కదనరంగంలో
నన్ను నన్నుగా గుర్తించని
ఆధిపత్యపోరులో
ఏకాకినై నిలిచి
జీవన పోరాటంలో
ఎదురొడ్డి నిలబడ్డ
ధీరవనిత నేను ...
జీవనగమన పథాన్నినేను ..
సమసమాజ రథాన్నినేను ...
నేను ... నేనే
నేను ... నేనే
నాకుసాటినేనే .....

-యస్. నీళాదేవి
ఉపాధ్యాయురాలు
మంచిర్యాల

## ఏమి సాధించినావె సోదరి!!

ఏమి సాధించినావె సోదరీ
ఏ తీరానికె నీ పయనం సుందరీ!
ఈదుతున్నావే నీవు నిండు గోదారీ
ఏనాటికైన చేరగలవె ఆ దరీ!
నువ్వు ఏమి సాధించినావె సోదరి!!
ఇంటెడు చాకిరి చేసీ
ఇల్లాలిగ మెరిసినావు
పిల్లల్నీ కన్నావు పెంచీ పోషించినావు!
బండెడు బరువూ మోసీ
బానిస బ్రతుకీడ్చినావు
వళ్ళు గుల్ల చేసుకునీ
తల్లడిల్లుతున్నావు!

""ఏమి ""

వంటిల్లు దాటి నీవు
విదేశాలకేగినావు
విద్యలెన్నో నేర్చినావు
ఉద్యోగం చేసినావు !
ఆర్థిక భారం మోసీ
అతనికి అండగ నిలిచీ
మగని చేతి వంట నువ్వు
ఏనాడే తిన్నావు!!

""ఏమి ""

అబలను కానన్నావు
అడుగు ముందుకేసినావు
నిశిరాతిరి నడివీధిలో
నిర్భయగా నడిచినావు!
నీ బలమే నీరసించి
నీ తెగువే నెమ్మదించి
నీచ మ్రుగాలకు చిక్కి
నిర్బలవై ఓడినావు!!

""ఏమి ""

సబలను నేనన్నావు
సాధికారతన్నావు
సగంసీట్లు సాధించీ
సర్పంచిగ గెలిచినావు!
పల్లెను గెలిచీ నీవు
పదవిని చేపట్టినావు
ఫలానోడి భార్యగానె
ఛలామణీ అవుతున్నవు!!
ఏమి సాధించినావె సోదరీ
ఏ తీరానికె నీ పయనం సుందరీ!!

-పాలకుర్తి వసంత
ఉపాధ్యాయిని
మంచిర్యాల

## నిండు గోదారి..నారి??

అనాది కాలం నుండి
అంతర్జాలం వరకు...
అతివ బ్రతుకు మారాలని..
అవని ఆశగా చూస్తుంది..
కన్నీటి పొరలు
ఏరులై పారెలా ఏడుస్తుంది ..

మాతృత్వం తనదే...
కుటుంబ భారత్వం తనదే...
దైవత్వం తనదే...
విధవత్వం తనదే...

అంతులేని అవతారాలు ..
అంతకు మించి కష్టాలు...
సహచరుల వేధింపులు ...
సంఘంలో అనాగరిక ఈసడింపులు...
మనస్సు నిండా భరించలేని భారాలు..
కానీ చెరగ నివ్వదు
మోముపై చిరునవ్వులు .

అయినా తట్టుకొని నిలవాలి...
మసిబారిన మనసులను తుడవాలి ..
ఆది శక్తి గా మారాలి ...
అంబర మంత
ఆదర్శంగా ఎదగాలి .

-బుక్క నిర్మలా దేవి.
మంచిర్యాల

## మహిళ

మహిళలారా
మానవత్వపు దివ్వెలారా
మనసు మనసును మురిపించే
మహిమాన్విత మనస్కులారా
అనురాగానికి అర్థం మీరే
ఆత్మీయతకు ఆలంబన మీరే
అనుబంధపు చిహ్నం మీరే
మాతృత్వానికి వారధి మీరే
గృహసీమకు అలంకారం మీరే
చదువు సంధ్యలకు చుక్కాని మీరే
అమ్మ పదానికి వన్నె మీరే
అమ్మలగన్నమ్మ శక్తి మీదే!

-యలమర్తి అనూరాధ
హైద్రాబాద్

## స్త్రీకి స్త్రీ చేయూత

మహిళల్లో చైతన్యం రావాలి అన్ని రంగాల్లో ముందుండాలి అంటారు. చైతన్యం అంటే స్త్రీ కి స్త్రీ చేయుత, పరస్పర క్షేమాభివృద్ధినే కాదు చేయి చేయి కలిపినప్పుడే మహిళల్లో చైతన్యం వెల్లువిరుస్తుంది.

స్త్రీ పరస్పర అభివృద్ధి ఇంటి నుంచే మె?దలవ్వాలి. అంటే స్త్రీలున్న కుటుంబంలో అత్తకి కోడలు, కోడలికి అత్తనే కాదు వారి చుట్టూ ఉన్న కుటుంబాలలోని ఆడవారు ఒకరితో ఒకరు మానసిక ధైర్యాన్ని అందించుకుంటే మహిళల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది.

అప్పుడే మహిళలు కళలు, సాహిత్యరంగాలలోను, ఆటల్లోను, మరియు రాజకీయంగా రాణించగలుగుతారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలను సైతం ఎదుర్కొనగలరు.

-రాధ ఓడూరి
7893923966

## విశ్వైక

తల వంచని సుమగాత్రి !
క్షమలో దరిత్రి !
కరుణామృత మూర్తి !
సహనంలో సావిత్రి !
సంప్రదాయ వారధి !
సనాతన ధర్మ సారధి
అందాల సిరిబోణి !
అలుపెరుగని పూబోణి !
శశికాంతుల శమంతకమణి !
వన్నెతగ్గని విదుషీ మణి స్త్రీ !
ఆడదంటే అబల కాదు
ఆది పరాశక్తి !
రక్షణలో ! శిక్షణలో !
ఆకాశంలో !
అంతరిక్షంలో !
వేదనలో.. శోధనలో ..
పరిశోధనలో ఆగ్రహం లో
ఆవేశంలో ఆలోచనల్లో
అన్నింటిలో ఆమె...
అమ్మగా ..అక్కగా ..చెల్లిగా..
ఆలిగా..పాలి గా ..
అలవోకగా బహు పాత్రాలు పోషించే
సవ్యసాచి స్త్రీ !
సర్వస్వం ఆమె .. అంతా ఆమె..
మహిళా మాసిపోని మహిమాన్విత
చరిత ! వాసికెక్కెను నీ ఘనత !
సవిత నీవు.. భవిత నీదే ..
సాగిపో వడివడిగా....

-శైలజ రాంపల్లి.
హైదరాబాద్



